పుదుచ్చేరి ప్రభుత్వము

# విద్యుత్ శాఖ

137, నేతాజీ సుబాస్ చంద్రబోస్ మార్గము, పుదుచ్చేరి

## ప్రజా ప్రకటన

పర్యవేక్షక ఇంజనీర్, విద్యుత్ శాఖ, పుదుచ్చేరి వారిచే గోవా మరియు కేంద్రపాలిత ప్రాంతమునకు చెందిన ఉమ్మడి విద్యుత్ నియంత్రణ మండల వద్ద , 2013-2014 ఆర్థిక సంవత్సరములకు సంబధించి మొత్తం ఆదాయ అవసరం (ఎ.ఆర్.ఆర్) మరియు విద్యుత్ చార్జీల సవరణ కొరకు దాఖలు చేయబడిన విన్నపమునకు సంబంధించిన ప్రజా విజ్ఞప్తి.

ఇందు మూలముగా వినియోగ దారులకు మరియు తత్సంబందీకులకు తెలియజేయునది ఏమనగా విద్యుత్ పంపిణీ మరియు విక్రయమునకు అర్హత పొందిన విద్యుత్ శాఖ, విద్యుత్ చట్టం 2003లోని సెక్షన్ 62 ప్రకారం గోవా మరియు కేంద్రపాలిత ప్రాంతములకు చెందిన ఉమ్మడి విద్యుత్ నియంత్రణ మండలి వద్ద 11-01-2013 న మొత్తం ఆదాయ అవసరం మరియు విద్యుత్ చిల్లర విక్రయమునకు సంబంధించి 2013-14 ఆర్థిక సంవత్సరమునకు కొరకు విన్నపము దాఖలు చేసినది.

పై విన్నపము గౌరవనీయ మండలి వద్ద 2013-14 సంవత్సరమునకునెం. 96/2013వ నెంబరు విన్నపముగా నమోదు చేయబడినది. మొత్తం ఆదాయం అవసరం సంక్షిప్త వివరములు ఈక్రింద తెలియజేయబడినవి.

| వ. నెం. | విరములు | మొత్తం రూ. కోట్లలలో 2013-14 |
|---|---|---|
| 01. | విద్యుత్ కొనుగోలు ఖర్చు | 1049.60 |
| 02. | అజమాయిషీ మరియు నిర్వహణ | |
| | ఎ) ఉద్యోగుల ఖర్చు | 67.60 |
| | బి) సాంకేతిక అభివృద్ధి మరియు మార్పులు | 5.30 |
| | సి) నిర్వహణ ఖర్చు | 17.60 |
| | అజమాయిషీ మరియు నిర్వహణ ఖర్చుల మొత్తం | 90.50 |
| 03. | తరుగుదల | 25 |
| 04. | వడ్డీమరియు ఆర్థిక పరమైన ఖర్చులు | 2.1 |
| 05. | వర్కింగ్ క్యాపిటల్ పై వడ్డీ | 13.8 |
| 06. | సరసమైన రాబడి / ఈక్విటిపై రాబడి | 11.0 |
| 07. | నియంత్రణ ఆస్థియొక్క ఋణ విమోచన మునుపటి ఆర్థిక సంవత్సరాలు ప్రతిపాదించారు | 92.60 |
| 08. | మొత్తం ఆదాయ అవసరం | 1284.60 |
| 09. | తగ్గింపు : విద్యుత్ చార్జీలు కాని ఆదాయం | 144.30 |
| 10. | నికర ఆదాయ అవసరం | 1140.30 |
| 11. | తగ్గింపు: ప్రస్తుత విద్యుత్ చార్జీల వలన ఆదాయం | 833.80 |
| 12. | తగ్గింపు : ఇందన చార్జీల సవరణ ద్వారా ఆదాయం | - |
| 13. | ఆదాయంలో లోటు (9-(10+11)) | 306.60 |
| 14. | విక్రయము (మిలియన్ యూనిట్లులలో) | 2470.30 |
| 15. | సరాసరి వెల (రూపాయలు / యూనిట్ ఒక్కంటికి) | 4.62 |
| 16. | సరాసరి ఆదాయం (రూపాయలు / యూనిట్ ఒక్కంటికి) | 3.35 |
| | | |

01. **మొత్తం సాంకేతిక మరియు వాణిజ్య పరమైన నష్టములు**

ప్రతిబింభించబడిన మొత్తం ప్రసారం మరియు పంపిణీ నష్టాలు మరియు సాంకేతిక వాణిజ్యపరమైన నష్టములు ఈక్రింది విధముగా తెలియపరచబడినవి

| వివరణ | 2013-14 |
|---|---|
| ప్రసారము మరియు పంపిణీ నష్టములు | 13.00% |
| సాంకేతిక మరియు వాణిజ్యపరమైన నష్టములు | 15.04% |

02. ఆదాయములో ఏర్పాడిన లోటును విద్యుత్ చార్జీలు సవరణ ద్వారా భర్తీ చేసుకొనేందుకు విద్యుత్ శాఖ ఈ ప్రతిపాదనను ఉద్దేశించినది.

03. ఒకటవ పేరాలో పేర్కొన్న విన్నపము నకలు పర్యవేక్షక ఇంజనీర్, విద్యుత్ శాఖ, 137, నేతాజీ సుభాస్ చంద్రబోస్ మార్గము, పుదుచ్చేరి వారి కార్యాలయములో మరియు కారైకాల్, మాహే మరియు యానాంలో ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయములలో అందుబాటులో ఉండును.

04. ఔత్సాహికులు పైన తెలియపరచిన ఏ.ఆర్.ఆర్. మరియు ప్రతిపాదిత చార్జీల వివరములను పై కార్యాలయము పనిచేయు సమయములలో పరిశీలించవచ్చును లేదా తెలుసుకొనవచ్చును. ఈ వివరములు విద్యుత్ శాఖ వెబ్‌సైటు www.http:// electricity.puducherry.gov.in లో లభ్యమగును.

05. పైన తెలుపబడిన పత్రముల నకలును పైన పేర్కొన్న కార్యాలయములో రూ. 100/- (సెట్ ఒక్కింటికి) చెల్లించి పొందవచ్చును.

06. 2013-14 ఆర్థిక సంవత్సరముకు విద్యుత్ శాఖ ద్వారా విద్యుత్ వినియోగదారులకు ఉద్దేశించబడిన చిల్లర పంపిణీకై ప్రతిపాధించబడిన విద్యుత్ చార్జీలు క్రింది పట్టికలో తెలియపరచడమైనది.

07. విద్యుత్ శాఖ, పుదుచ్చేరి వారు దాఖలుచేసి ఎ.ఆర్.ఆర్. మరియు ప్రతిపాదిత విద్యుత్ చార్జీలమీద అభ్యంతరములు / సలహాలు ఏమైనా వున్నయెడల వాటిని తగిన ఆదారిత పత్రములతో సెక్రటరీ, జాయింట్ ఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ కమీషను, (జెయి. ఆర్.సి.) గోవా మరియు కేంద్రపాలిత ప్రాంతముల కొరకు, 2ఫ్లోర్, హెచ్.ఎస్.2డిసి. ఆఫీసు కాంప్లెక్స్, వాణిజ్య నికుంజ్ కాంప్లెక్స్ ఉద్యోగ విహార్, ఫేజ్ 5, గుర్‌గామ్-122016 (హర్యానా) వారికి 5 నకలులతో నేరుగా గానీ, రిజిష్టరు పోస్టు ద్వారా పంపి ది. 21-02-2013 లోపుగా దాఖలు చేయవలెను.

08. అభ్యంతరములు/సలహాలను తెలియజేయు వారి పూర్తిపేరు, మరియు నివాస చిరునామాలతో అభ్యంతరములు / సలహాలు, 5 నకలులను అటస్టేషన్ చేయబడిన అఫిడవిట్‌తో జతకలిపి దాఖలు చేయవలెను. అభ్యంతరములు ఏవైనా సంస్థ తరపునగానీ, వినియోగదారులసంఘం ద్వారా గానీ తెలియపరచనున్న యెడల ఆ సంస్థ మరియు సంఘముల వివరములు కూడా తెలియజేయవలెను మరియు ఈ అభ్యంతరములు / సలహాలను పంపినవారు నేరుగా తెలియజేయకోరుచున్నట్లయితే ఆ వివరములు ప్రత్యేకముగా పేర్కొనవలెను, మరియు నేరుగా సంప్రదించగలరు.

09. ఈ ప్రకటనకు సంబంధించి వ్రాతపూర్వకంగా ఇచ్చిన అభ్యంతరములు పరిశీలించిన తరువాత సరైన అభ్యంతరములను వినుటకు ఉమ్మడి విద్యుత్ మండలి (జెయి.ఆర్.సి) వారు తగిన తేదీని నిర్ణయించి తెలియజేయగలరు.

| కేటగిరి / వినియోగించిన స్లాబ్ | ప్రస్తుత టారీఫ్ రూ॥లలో | | ప్రతిపాదిత టారీఫ్ రూ॥లలో | | ప్రతిపాదిత టారీఫ్ లలో తేడా | |
|---|---|---|---|---|---|---|
| | స్థిర చార్జీలు | యానిట్ చార్జీలు | స్థిర చార్జీలు | యానిట్ చార్జీలు | స్థిర చార్జీలు | యానిట్ చార్జీలు |
| | నెలసరి/కనెక్షన్‌కు/ KW/KVA/HP | రూ. / KWH | నెలసరి/కనెక్షన్‌కు/ KW/KVA/HP | రూ. / KWH | నెలసరి/కనెక్షన్‌కు/ KW/KVA/HP | రూ. / KWH |
| **గృహ వినియోగం** | | | | | | |
| 0–100 | 10.00 | 0.60 | 20.00 | 1.50 | 10.00 | 0.90 |
| 101–200 | 10.00 | 0.95 | 50.00 | 2.50 | 40.00 | 1.55 |
| 201–300 | 15.00 | 1.80 | 75.00 | 3.50 | 60.00 | 1.70 |
| >300 | 15.00 | 2.35 | 100.00 | 4.50 | 85.00 | 2.15 |
| **ఒక గుడిసె ఒక బల్బు** | 20.00 | - | 50.00 | – | 30.00 | – |
| **వ్యాపార వినియోగం** | | | | | | |
| 0–100 | 30.00 | 2.50 | 50.00 | 4.50 | 20.00 | 2.00 |
| 101–250 | 30.00 | 3.70 | 100.00 | 5.25 | 70.00 | 1.55 |
| >250 | 30.00 | 4.30 | 200.00 | 5.50 | 170.00 | 1.20 |
| **వ్యవసాయ వినియోగం** | | | | | | |
| చిన్నకారు రైతులు | 50.00 | – | 100.00 | 0.00 | 50.00 | – |
| ఇతర రైతులు | 200.00 | – | 300.00 | 0.00 | 100.00 | – |
| **వీధి విద్యుత్ దీపాలు** | | | | | | |
| మొత్తం | – | 3.50 | 0.00 | 4.75 | | 1.25 |
| **అల్పసామ్యత (ఎల్.టి) పారిశ్రామిక వినియోగం** | | | | | | |
| 0–1000 | 30.00 | 3.40 | 200.00 | 4.25 | 170.00 | 0.85 |
| > 1000 | 30.00 | 3.65 | 200.00 | 4.50 | 170.00 | 0.85 |
| **నీళ్ళ టాంకులు** | 30.00 | 3.80 | 200.00 | 4.60 | 170.00 | 0.80 |
| **తాత్కాలిక విద్యుత్ వినియోగం (ఎల్.టి)** | | | | | | |
| **మొత్తం** | – | 6.00 | 0.00 | 10.00 | | 4.00 |
| **అధిక సామ్యత –1 (హెచ్.టి. 1) పారిశ్రామిక వినియోగం** | | | | | | |
| **ఎ) 2000 కె.వి.ఎ.కంటే తక్కువ** | | | | | | |
| 0–1,00,000 | 180.00 | 3.50 | 200.00 | 4.50 | 20.00 | 1.00 |
| > 1,00,000 | 180.00 | 3.65 | 200.00 | 4.60 | 20.00 | 0.95 |
| **బి) 2000 కె.వి.ఎ. నుండి 5000 కె.వి.ఎ. వరకు** | | | | | | |
| > 0 | 190.00 | 3.80 | 220.00 | 4.70 | 30.00 | 0.90 |
| **సి) వ్యాపార వినియోగం** | | | | | | |
| వినియోగాంతము | 190.00 | 4.00 | 220.00 | 4.70 | 30.00 | 0.70 |
| **అధిక సామ్యత –2 (హెచ్.టి. 2) ప్రభుత్వ మరియు నీళ్ళ ట్యాంకులు** | | | | | | |
| **వినియోగాంతము** | 220.00 | 3.40 | 220.00 | 4.60 | | 1.20 |
| **అధిక సామ్యత –3 (హెచ్.టి. 3) 110 కె.వి. యి.హెచ్.టి.** | | | | | | |
| **వినియోగాంతము** | 180.00 | 3.65 | 220.00 | 4.50 | 40.00 | 0.85 |

గమనిక : వివిధ విభాగాలకు ప్రతిపాదించబడిన చార్జీల మార్పులు మరియు మార్పులు తత్సంబంధిత ఒప్పందములు మరియు షరతులకు సంబంధించిన మొత్తం ఆదాయ అవసరము మరియు విద్యుత్ చార్జీల సవరణ విన్నపము 2013–2014 ను చూడవచ్చు.

**పర్యవేక్షక ఇంజనీర్ – 1**
**విద్యుత్ శాఖ, పుదుచ్చేరి.**